వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 10 జనవరి 2024

## విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తినిఖీ



**రైల్వేకోడూరు రూరల్ జనవరి 09, ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలో ఆకస్మికంగా విజిలెన్స్, ఎన్‌ఫోర్సు మెంట్ అధికారుల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కడపకు చెందిన రెడ్డప్ప ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఇ.బాలగంగాధర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ కెవి విజయాకిషోర్, స్థానిక మండల అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఇటీవల కాలంలో రైతులకు నకిలీ ఎరువులు అందజేస్తున్నారన్న సమాచారం విజిలెన్స్ అధికారులకు తెలియడంతో సోమవారం ఆకస్మి కంగా మెరుపుదాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో సంబంధిత ఎరువుల యజమానుల సంబంధిత బిల్లులను, స్టాక్ తదితర వాటిపై నిఘా ఉంచి కొన్నిచోట్ల షాపు యజమానులు వీరి రాక తెలుసుకుని పరారైనట్లు కూడా తెలిసింది. ఏది ఏమైన ప్పటికి రైల్వేకోడూరు మండలంలో శాంతినగర్ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను, ఆర్ఎస్ రోడ్డులో ఉన్న ఎరువుల దుకాణాలను గుర్తింపు లేని విధంగా ఉన్నాయని, వీటిపై పూర్తి స్థాయిలో తనిఖీలు చేసి నకిలీ మందులను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

## ఎన్నికల ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

### ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి





**రాజంపేట అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త**

ఎన్నికలు షెడ్యూలు ఎప్పుడు వచ్చినా అధికారులు వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలని ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి సూచించారు. శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయ సభాభవనంలో ఓటర్ల వెరిఫికేషన్, పోలింగ్ కేంద్రాల్లో వసతులు, ఇతర ఎన్నికల ఏర్పాట్లపై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించి పక్కాగా నివేదికలు పంపాలన్నారు. తహశిల్దారులు, రూట్ ఆఫీసర్‌లు, జోనల్ ఆఫీసర్‌లు, ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన నిబంధనలు ఆదేశాలు ప్రకారం తమకు అప్పగించిన విధులపై పట్టు ఉండాలన్నారు. అవగాహన ఏర్పరుచు కోవాలన్నారు. పోలీసు అధికారులు ఎన్నికలకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటి నుంచే ఆయా గ్రామాల్లో శాంతి భద్రతలపై కన్నేసి ఉంచాలన్నారు. ఓటర్ల వెరిఫికేషన్, ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని పేర్కొన్నారు. సమావేశంలో రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, రాజంపేట తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, అర్బన్ సిఐ మెద్దయ్య ఆచారి పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రగతి, సంక్షేమానికి ప్రజా సంకల్ప యాత్ర మేలిమలుపు

### జగన్ ప్రజా సంకల్ప యాత్ర అయిదేళ్ల పూర్తయిన సందర్భంగా...ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి జనవరి 09, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమాన్ని ఓ మేలిమలుపు తిప్పిన ప్రజా సంకల్పయాత్ర లాంటి చారిత్రక ఘట్టంలో మనమంతా భాగస్వామ్యులు అయినందుకు గర్వపడుచున్నామని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు రాయచోటి వైసిపి కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు శుభాభినందనలు తెలిపారు నిరాశ, నిస్పృహలకు లోనై ఆందోళన చెందుచున్న రాష్ట్ర ప్రజలకు నేనున్నాను అంటూ ధైర్యం చెప్పి జనంతో కలసి అడుగులు వేసిన జగన్ ప్రజాసంకల్ప యాత్రకు ఐదేళ్లు పూర్తయ్యాయన్నారు. 3648 కిలోమీటర్ల మేర చేసిన పాదయాత్ర ఇచ్ఛాపురంలో ముగిసిందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ సాగిస్తున్న పాలన దేశానికే ఆదర్శం గా నిలిచిందన్నారు. పాదయాత్రలో తెలుసుకున్న ప్రజల కష్టాలు, వారి కన్నీళ్లను, కుంటుబడిన అభివృద్ధిని కళ్లారా చూసి విన్న ముఖ్యమంత్రి నేడు అనేక సంక్షేమ పథకాలుతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో భాగమయ్యారన్నారు. అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి రాజకీయాలు వదిలిపెట్టి ప్రజలకిచ్చిన హామీలను కులం, మతం, ప్రాంతం, పార్టీలను చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ మహానేత వైఎస్ఆర్ తనయుడిగా ముందుకు సాగుచున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థ, రాష్ట్ర సంక్షేమాన్ని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో విజయం సాధించారన్నారు. రాష్ట్ర ఖాజానా నుంచి రూ 2.50 లక్షల కోట్ల రూపాయలను ప్రజల దగ్గరికి నేరుగా చేర్చిన నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష వైస్ చైర్మన్ రెహమాన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉట్టికెక్కనోడు...స్వర్గానికెక్కున...?

### కుదిరితే పార్లమెంటు...కుదరకపోతే అసెంబ్లీ

### ఇది రాజంపేటలో కొందరు నాయకుల పరిస్థితి...

**రాజంపేట,జనవరి 9,ప్రభాతవార్త**

ఉట్టికెక్కనోడు స్వర్గానికి ఎక్కున అన్న సామెత ఎంతో కాలంగా వింటూనే ఉన్నాం.ఇదే కాకుండా అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్న చందంగా,మరో సామెతను కూడా అప్పుడప్పుడు,అక్కడక్కడ,తరచూ వింటూనే ఉంటాం,ఇదే పద్ధతులని ప్రస్తుతం కొందరు రాజకీయ నాయకులు కూడా అవలంబిస్తున్న తీరు రాజంపేట నియోజకవర్గంలో నిలువెత్తు నిదర్శనంగా కనబడుతుంది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ టికెట్ల కోసం ఆశావహులు అధికంగానే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు అనడానికి ఏ మాత్రం సందేహం లేదు. పల్లెకు ఎక్కువ పట్టణానికి తక్కువ అన్న నాయకులు పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గం ప్రానాల కోసం ఎగబడుతుండడం చూస్తుంటే ఇలాంటి నాయకులు రాజకీయాన్ని, పార్టీలనె దిగజారుస్తున్నారు అనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నట్లే తెలుస్తుంది. రాజంపేట నియోజకవర్గానికి ఏ మాత్రం సంబంధం లేని,ప్రజలతో పరిచయాలు లేని వ్యక్తులు కూడా అభ్యర్థి కావాలని ఆశించడం ఆశ్చర్యం. అధిష్టానం ఆదేశిస్తే ఉన్నచోటే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా పోటీ చేసే అర్హతను కూడా రాజ్యాంగం కల్పించింది. దానిని ఆసరాగా చేసుకుని సినిమా టికెట్ల కోసం వెళ్లిన చందంగా పార్టీ టాకెట్లు ఆశించడం సరైనది కాదని చెప్పొచ్చు. దీనికి తోడు ముందు ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన పార్లమెంటు స్థానాన్ని కోరి కుదరకపోతే మొదటి స్థానం నుంచి ఏడో స్థానం అయినా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థిత్వాన్ని ఆశించడం చూస్తుంటే అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్న చందంగానే ఆ నాయకుని పరిస్థితి కనబడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుదేశం అధిష్టానం రాజంపేట పార్లమెంటు స్థానాన్ని రాయచోటికి చెందిన మాజీ ఎమ్మెల్యే పాలకొండ రాయుడు కొడుక్కి దాదాపు ఖరారు అయినట్లే తెలుస్తుంది. దీనిని అధికారంగా ప్రకటించాల్సి ఉంది. ఇది తెలుసుకున్న ఆ నాయకుడు ఢిల్లీ మీద ఎక్కు పెట్టుకొని పార్లమెంటు స్థానం కోసం కొద్ది రోజులుగా పరుగులు తీసిన అభ్యర్థి చివరకు గల్లీకి చేరుకున్నట్లు రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని అయినా ఇవ్వండి అనడమే కాకుండా తెలుగుదేశం తరపున రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని అయినా ఇవ్వండి అనడమే కాకుండా తెలుగుదేశం తరపున రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిని తానే ప్రకటించుకోవడం చూస్తుంటే ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉండదేమో నని అనిపిస్తుంది. రాజంపేట పార్లమెంట్ స్థానంలో టీడీపీ తరపున పార్లమెంట్ సభ్యునిగా గెలిచి చివరకు రాజకీయ పిచ్చిని వదలుకోలేక ఏదో ఒక పదవి ఉండాలన్న యోవచనతో బిడ్డచిచ్చిన ఉయ్యాలమీద మరపు పోలేదన్న చందంగా ఐదు సంవత్సారాలు ఎంపీగా ఉన్న నాయకుడు తిరిగి రాజంపేట అసెంబ్లీ స్థానంలో ప్రజారాజ్యం పార్టీ వైపు పోటి చేసి ఓటమి పాలై తలదించుకునే పరిస్థితి తెచ్చుకున్నట్లుయింది నాయకులు ఏ పార్టీకైనా అభ్యర్థిత్వం కోరేటప్పుడు ఆ నియోజకవర్గంలో స్థానికుడై ఉండాలి లేద నియోజకవర్గంలో అధిక బంధు వర్గం ప్రజలతో సంబంధాలు కలిగిన వ్యక్తి అయ్యి ఉండి అందరి దృష్టిలో నాయకుడిగా రాజకీయపరంగా చలామణి అవుతుంటే అలాంటివారు ప్రజా నాయకులుగా రావా లను కోవడం టికెట్ల కోసం ప్రయత్నంచేయడం తప్పులేదు. దీనికి తోడు అభ్యర్థి త్వాన్ని ఆశించడంలో కూడా తగిన న్యాయంగానే ఉంటుందని అనిపి స్తుంది. ఏది లేకుండానే సంపద ఉందని,సంబంధాలు లేకుండా డబ్బులు ఎరచూపి అభ్యర్థిత్వాన్ని పొందాలని చూస్తే అలాంటి నాయకుడిని ప్రస్తుత పరిస్థితుల్లో అధిష్టానాలు నిఘా పెట్టి మరీ భూత్తదాలతో చూస్తుంది. ఇలాంటి వారి పట్ల ప్రజలు కూడా అంతకంటే పది రెట్లు ఎక్కువగానే చూస్తున్నట్లు కూడా తెలుస్తుంది. పదవులు అంటే నాయకులకు ప్రజలకు సేవ చేయాలనే సేవా దృక్పథం ఉంటుంది. అయితే కొంత మంది నాయకులు ఏదో పదవులు పొంది వారి విలాసాల కోసం ఉపయోగించుకునేందుకు ఎక్కడ పడితే అక్కడ ఏ టికెట్ దొరికితే,ఆ టికెట్ కావాలని,దాన్ని కొనాలని ఆలోచిస్తే రాజకీయ పరంగా అది వీలుపడేది కాదన్నట్లే తెలుస్తుంది.అదే సినిమా టికెట్లు అయితే బాల్కనీ దొరక్కపోతే సెకండ్ క్లాస్ లేకా థర్డ్ క్లాస్ టికెట్ తీసుకొని సినిమా చూసి ఆనందించ వచ్చేమో కానీ రాజకీయాల్లో ఇలాంటి పరిస్థితులు ఉండవన్నది అభ్యర్థిత్వం కోరే అభ్యర్థులు తెలుసుకోవా లనిపిస్తుంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులు అన్ని హంగులు ఉండి ఎన్నో దఫాలుగా పదవులు అనుభవించిన సీనియర్ నాయకులకు ఏళ్ల తరపడి ప్రజలతో మమేకమై వర్గాలను కూడకట్టుకొని నియోజకవర్గాల్లో కొన్ని గ్రామాలే తమ వైపు ఉన్నాయన్న నాయకులకే టికెట్లు దొరకడం కష్టం ఇలాంటివారి గ్రామాలే తమవైపు ఉన్నాయన్న నాయకులకే టికెట్లు దిరకడం కష్టం ఇలాంటి వారి పట్ల రాజకీయపార్టీల అధిష్టానాలు కళ్లదాలు వెపుకొని ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. అయితే కొంతమంది వ్యాపారల తోనూ, డబ్బులతోనూ,రాజకీయంగా పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు టికెట్లు కొనడం అంత సరదాగా లేదనే విషయం తెలుసుకోకుండానే కొంతమంది రాజకీయాలంటూ ప్రజల్లోకి వచ్చి ప్రజలను మభ్య పెట్టడమే కాకుండా రాజకీయానికి మసిపూసేటట్లు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

## సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



**నిమ్మనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :**

గ్రామ స్వరాజ్యం సహకారం కావాలన్నా తమతోనే సాధ్యమని, గ్రామ సచివాలయ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మండలంలోని రాచవేటివారిపల్లె, నిమ్మనపల్లె గ్రామ సచివాలయాలకు ఆయా సర్పంచ్‌లు మదు, మహదేవరెడ్డి, పాపులమ్మ అధ్యక్షతన గ్రామ సచివాలయాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వశాఖల సేవలు, సంక్షేమమే ధ్యేయంగా ఒకేచోట అందుబాటులో ఉండేందుకు పరిపాలనను ప్రజలకు చేరవేయవచ్చునన్నారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సేవలు లేవని గ్రామ సచివాలయ వ్యవస్థ పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు నరసింహులు, జయసింహారెడ్డి, సీనియర్ నాయకులు రమణారెడ్డి, కన్వీనర్ సదాశివరెడ్డి, నాయకులు దొరారెడ్డి, మౌళా, సర్పంచ్‌లు శశిధర్‌రెడ్డి, చెంద్రాయుడు, నవీన్, సచివాలయ కాంట్రాక్టర్ శ్రీనివాసులు భారీ సంఖ్యలోసచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

**వేంపల్లె, జనవరి 9, ప్రభాతవార్త**

టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వేంపల్లెలో విలేకర్లతో మాట్లాడారు. గిడ్డంగివారిపల్లె మినీ రిజర్వాయరు పనుల్లో రూ.100కోట్లు అవినీతి జరిగిందని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆరోపణలు చేయడం హ్యాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటి వరకు రిజర్వాయరు పనులు సుమారు రూ.70కోట్ల మేర జరిగాయన్నారు. మిగిలిన పనులు అటవీశాఖ నుండి క్లియరెన్స్ రాక ఆ పనులు నిలిచిపోయినట్లు వెల్లడించారు. అయితే బీటెక్ రవి వేంపల్లెకు వచ్చిన ప్రతిసారి అదేపనిగా వైకాపా ప్రభుత్వం, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తనపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇది అతని రాజకీయ క్రెడిట్ కోసం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే గత టీడీపీ పాలన, ప్రస్తుత వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపై విచారణ జరిపితే ఎవరి పాలనలో నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు జరిగాయే తెలుస్తోందన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి ఆరోపణలు నిరూపిస్తే తన జడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. అంతేకాకుండా వేంపల్లె మండల పరిధిలో గత 14ఏళ్ల టీడీపీ పాలన, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 5ఏళ్ల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిపై తాను చర్చకు సిద్దంగా ఉన్నట్లు చెప్పారు.

### మాజీ సీఎంకు ధైర్యముంటే

## 2014 మేనిఫెస్టో బయటకు తేవాలి





**కడప కార్పొరేషన్, జనవరి 9, ప్రభాతవార్త**

విపక్షనేత చంద్రబాబు కొత్తగా రాజకీయాల్లోకి వచ్చినట్లు ఒకసారి అకాశం ఇవ్వండి అంటున్నారు. గతంలో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన రాష్ట్రానికి ఏం చేశారని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1995లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హంద్రీనివా, గాలేరు నగరి నిర్మాణం ఆపాలని జీవో ఇచ్చారన్నారు. హంద్రీనివా, గాలేరు నగరి వైఎస్ఆర్ పూర్తి చేశారని గుర్తు చేశారు. 40 సంవత్సరాలుశాసన సభ్యుడిగా ఉండి కులాల పేరుతో దిగజారి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. గతంలో బడుగు, బలహీన వర్గాలు హైకోర్టు జడ్జీలుగా పని చేయలేరని చంద్రబాబు మాట్లాడారని తెలిపారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి కుటుంబంలో విబేధాలు సృష్టించాలని చూస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. విపక్ష నేత చంద్రబాబునాయుడు తన సోదరుడు రామ్మూర్తి నాయుడు, జూనియర్ ఎన్టీఆర్‌ను విస్మరించారని పేర్కొన్నారు. మేము వారి కుటుంబ విషయాల్లో జోక్యం చేసుకోలేదని చెప్పారు. టీడీపీ నాయకులు రాజకీయాల వల్ల రాష్ట్రం విడిపోయిందని బాధను వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ధైర్యం ఉంటే 2014 మేనిఫెస్టో బయటకు తేవాలన్నారు. మా మేనిఫెస్టోతో ప్రజల్లోకి వస్తామని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 175 స్థానాల్లో పోటీ చేయబోతోందని టీడీపీకి ధైర్యం ఉంటే 175 స్థానాల్లో సింగిల్‌గా పోటీ చేయగలరా అని ప్రశ్నించారు.

## ఆర్‌అండ్‌బి ప్రహరీకి ఎమ్మెల్యే భూమిపూజ



**ప్రొద్దుటూరు, జనవరి 09, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణంలోని కొర్రపాడు రోడ్డులో ఉన్న ఆర్‌అండ్‌బి అతిథి గృహం ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మంగళ వారం భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కొర్రపాడు రోడ్డులో ఆర్‌అండ్‌బి అతిధి గృహం నుండి భగత్‌సింగ్ కాలనీ చివరి వరకు రోడ్డు, కాలువలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా రన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఎంతో అసౌకర్యానికి గురయ్యారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఇప్పటికే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రోడ్డు వేయడంతో పాటు కాలుల నిర్మాణం పూర్తి చేశామన్నారు. రోడ్లు భవణాల శాఖ అతిధి గృహానికి చెందిన ప్రహరి గోడ నిర్మాణానికి అంచనా వ్యయం 23లక్షలు అయితే 14శాతం తక్కువతో 14లక్షలకే పనులు ప్రారంభించామన్నారు. రోడ్లు భవనాల శాఖ అతిథిగృహాన్ని మరమ్మత్తు చేసేందుకు 75లక్షలు నిధులు మంజూరు చేశామని త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. పనికిమాలిక వ్యాఖ్యలు మానుకొని అబివృద్ధికి సూచనలు ఇస్తే స్వాగతిస్తామని ప్రతిపక్షాలకు ఆయన చురకలు అంటించారు. అబివృధితో తాము ముందకెళుతుంటే అబద్ధాల తో ప్రతిపక్ష నాయకులు వెలు తున్నారని, అభివృద్ధి అపద్ధాలు ప్రజలు త్వరలోనే తేల్చి ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మి దేవి నాగరాజు, పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగ శేశారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ అభివృద్ధిని గాలికొదిలేసిన జగన్ ప్రభుత్వం

### మాజీఎమ్మెల్యే, బీజేపీ నాయకులు జయరాములు









**బద్వేలు, జనవరి9 (ప్రభాతవార్త )**

వైసీపీ ప్రభుత్వం ఏపీ అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేసిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు జయరాములు పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర గురించి వివరిస్తూ మహిళలకు అణగారిన వర్గాల, భద్రత, రైతు సంక్షేమం, తదితర పథకాల గురించి తెలియజేయడం జరుగుతోందని, మండల స్థాయి అధికారులు, కిందిస్థాయి అధికారులు, ఉద్యోగులు తక్కువమంది హాజరు కావడం కనీసం గ్రామాలలో వార్డు మెంబర్లు , ఎవరూ కూడా వికసిత్ భారత్ పై కనీస సమావేశాలు కూడా ఏర్పాటు చేయకపోవడం ఈయాత్రకు జరిగిన నష్టంగా భావించవచ్చన్నారు. కేంద్రం ఇచ్చిన పతకాలతో విశ్వకర్మ యోజన నిరుద్యోగులకు , యువతకు ఎంతో ఉపయోగపడుతుందని, రూ.13 వేల కోట్లు ఈ పథకానికి కేంర్రద కేటాయించి అమలు చేస్తోందన్నారు. ముద్రయోజన పథకం కింద రూ.80 లక్షల పైగా 38 శాతం మహిళలకు రుణాలు కేటాయించడం జరిగిందని, అలాగే పీఎం ఆవాస్ యోజన పథకం కింద 24 లక్షల ఇల్లు, కేంద్ర ప్రభుత్వం ఏపీకి కేటాయించగా కనీసం నాలుగవ వంతు కూడా పూర్తి చేయక పోవడం మన రాష్ట్ర నిర్లక్ష్యమన్నారు. స్లాండర్ప్ ఇండియా ద్వారా కోటి రూపాయల రుణాన్ని ఎవరి గ్యారెంటీ లేకుండా ఇచ్చే కార్యక్రమాన్ని నీరు గార్చారన్నారు. అలాగే జన్‌ధన్ యోజన పథకం కింద 0 శాతం వడ్డీతో బ్యాంక్ ఖాతాలు ప్రారంభించడం జరిగందన్నారు. వీటితో పాటు ఆయస్మాన్ భారత్ పథకం ద్వారా రూ.118850ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించి సేవలందిం చడం జరుగుతోందన్నారు. ఇవేకాక ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్, ఆహార భద్రత కిద పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 3755 మెట్రిక్ టన్నులక పైగా ఉచిత ఆహార ధాన్యాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలను రాష్ట్రాలకు ఇన్ని పథకాలు ఇస్తుంటే ఎందుకు ఉపయోగించుకోలేకపోతున్నారని, ఏ కార్యా లయంలో చూసినా జగన్ ఫోటోలు వారి తండ్రి ఫోటో తప్ప రాష్ట్రాన్ని కన్నబిడ్డ లాగ చూసుకునే ప్రధాని మోదీ పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరం.

## చెయ్యి తడుపు.. చెక్కు పట్టు

### మంగంపేట పరిహారంలో కొనసాగుతున్న కమీషన్ల పర్వం

### రేటు కుదరందే చెక్కులందవంటున్న బాధితులు

### ఓ కంప్యూటర్ ఆపరేటర్ మాయాజాలం

**ఓబులవారిపల్లె, జనవరి 9, ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట పునరావాస గ్రామాల ఇళ్లకు సంబంధించి నష్టపరిహారం ఏపీఎండీసీ సంస్థ అందించే పరిహారంలో కూడా చెయ్యి తడపనిదే చెక్కులు అందడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. చెయ్యి తడుపు చెక్కు పట్టు అన్న సామెతకు నిలువెత్తు అద్దం పట్టేలా ఓ కంప్యూటర్ ఆపరేటర్ ఇళ్ల యజమానులకు ఫోన్ ద్వారా లేక ప్రత్యక్షంగా ఇంటి స్థాయిని బట్టి పరిహారం బట్టి రూ.10 నుంచి రూ.20వేలు చెక్కులు పంపిణీ చేసినందుకు కలెక్టరు కార్యాలయంలోనూ ఆర్డీవో కార్యాలయంలోనూ సంబంధిత అధికారులకు ఇవ్వాలంటూ జారీ చేస్తూ చెయ్యి తడిపితేనే వారికి చెక్కులు పంపిణీ చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి. కొంత మందికి పరిహారం పడకుండా ఉన్న లోకల్, నాన్ లోకల్ అయినా తమ చేతిలోనే ఉంటుందని ఎవరైతే డబ్బులు ఇస్తారో వారికి మాత్రమే చెక్కులు పడుతూనే ఉంటాయని సమాచారం. కీరోల్ పోసిస్తూ అందినకాడికి దండుకుంటూ చెక్కులు పడని వారితో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటూ ముడుపులు వసూలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కమీషన్ల పితలాటకంతో పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కలెక్టరు గిరీష ఈ కమీషన్ వ్యవహారంపై లోతైన విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై కొరఢా ఝుళిపించాలని పునరావాస గ్రామస్థులు పలువురు కార్మిక నాయకులు కోరుతున్నారు.

## విధుల్లో చేరని వారికి నోటీసులు ఇవ్వండి

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్

రాయచోటి జనవరి 09, ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేర 9వ తేదీ నుంచి విధుల్లో చేరని వారికి శాఖా పరమైన నోటీసులు జారీ చేయాలని జిల్లాలోని సిడిపిఓలను జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ ఆదేశించారు మంగళవారం జిల్లాలోని సిడిపిఓల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 12వ తారీకు నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు విధుల్లో చేరకపోతే ఎందుకు తొలగించకూడదో సంజాయిసి కోరుతూ నోటీసులు జారీ చేయాలని గర్భవతులకు బాలింతలకు ఆరు నెలల నుండి మూడు సంవత్సరముల వరకు న్యూట్రిషన్ కిట్స్ టిహెచ్ఆర్ కిట్స్ లబ్దిదారులకు సకాలంలో అందజేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు సమీక్ష సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి డి.శశికళ జిల్లా లోని సిడిపిఓలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటి జనవరి 09, ప్రభాతవార్త



కడప పట్టణం ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య నివాసంలో మంగళవారం రాయచోటి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఇరువురి మధ్య తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లాల్లో బలోపేతం చేయడానికి ఎలా చేయాలి ప్రజలకు వైసిపి ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతను టిడిపి వైపు మలుచుకోవడానికి ఎలా చేయాలి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లాల్లో అఖండ మెజార్టీతో విజయం సాధించే దిశగా ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.

## పొగాకు ఉత్పత్తుల చట్టం కఠినంగా అమలు చేద్దాం

జిల్లా అడిషనల్ ఎస్పి రాజ్‌కుమార్

రాయచోటి జనవరి 09, ప్రభాతవార్త



సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం(సి.ఓ.టి.పి. ఏ)కఠినంగా అమలు చేద్దాం అని అన్నమయ్యజిల్లా అడిషనల్ ఎస్.పి. రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్.పి. కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిఓటిపిఏ చట్టం అమలుపై వివిధ శాఖల వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖలతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా అదనపు ఎస్.పి.మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై విద్యాసంస్థలకు 100మీ పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ నుండి ఎన్.సి.డి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శివప్రతాప్ మాట్లాడుతూ అన్ని రకాల క్యాన్సర్‌లలో 40శాతం పొగాకు ఉత్పత్తుల వల్లనే వస్తున్నాయని,90 శాతం నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్‌లు నేరుగా పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లనే వస్తున్నాయన్నారు. ఒక వైపు వైద్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ ను నిర్ధారణ చేస్తూ మరోవైపు అవగాహన కార్యక్రమాలు పటిష్టం చేయాలని కోరారు. ఆంద్రప్రదేశ్‌లో 20శాతం పెద్దలు ఏదో ఒక రూపంలో పొగాకు ఉత్పత్తుల వాడకం చేస్తున్నారు. ఆశ్చర్యం ఏమంటే మన రాష్ట్రంలో సగటున రోజుకి 250 మందికి పైనే పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని ప్రారంభిస్తున్నారు. గ్లోబల్ యూత్ తోబాకో సర్వే ప్రకారం రాష్ట్రంలోని 13 నుండి 15 సం వయస్సు వారిలో 33.6 శాతం మంది పొగాకు ఉత్పత్తుల వినియోగదారులుగా ఉన్నారు. జిల్లా ఎన్‌సిడి కోఆర్డినేటర్ శ్రీవాని మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం సేవించే వారికి రూ 200 జరిమానా ఉమ్మడి శాఖల సమన్వయంతో చేస్తామని అన్నారు. అనంతరం సిఓటిపిఏ చట్టం యొక్క గోడ పత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలీసు, విద్యా, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జనవరి 22ను సెలవు రోజుగా ప్రకటించాలి

బద్వేలు రూరల్, జనవరి9 (ప్రభాతవార్త ):



అయోధ్య రామమందిరంలో రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా జనవరి 22వ తేదిని సెలవుదినంగా ప్రకటించాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్)బద్వేలు రీజనల్ సమావేశం బాలుర ఉన్నత పాఠశాలలో తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ హిందువుల 500 సంవత్సరాల నాటికల నెరవేరిందని అయోధ్యలో శ్రీరామచంద్రుని దేవా లయ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా వైభవంగా పండుగలా నిర్వహించుకునే శుభవేల జనవరి 22వ తేదిని రాష్ట్ర ప్రభుత్వం సెలవుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కడపజిల్లా అధ్యక్షులు సెట్టెం చెన్నయ్య మాట్లాడుతూ ఆపస్ 1982లో స్థాపితపై దినదినాభి వృద్ది చెందుతూ నేడు జాయింట్ యాక్షన్ కౌన్సిల్‌లో సభ్యత్వం సంపాదించి దాదాపు 30వేల సభ్యత్వాన్ని పొంది రాష్ట్రంలో ప్రధాన సంఘంగా పేరు ప్రఖ్యాతలు పొందిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి కొండారెడ్డి, వెంకటరామిరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు రామకోటిరాజు, ఉపాధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, కేశవరెడ్డి, జనార్థన రాజు, గురుమూర్తి, రమణయ్య, మోహన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బద్వేలు, గోపవరం ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటి ప్రచారంలో పుట్టా

బ్రహ్మంగారిమఠం, జనవరి9 (ప్రభాతవార్త ):



బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచారంలో మైదుకూరు టీడీపీ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి అక్క, చెల్లెమ్మలను కలిసి బాబు ప్రకటించిన మేనిఫెస్టోలో మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కుటుంబానికి సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15వేలు, నిరుద్యోగ భృతికింద రూ.3వేలు, ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, సంవత్సరానికి రైతులకు రూ.20 వేలు పథకాలన్ని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే పేద, మధ్యతరగతి వారికి అందిస్తామని పథకాల గురించి మహిళలకు వివరించడం జరిగింది. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తా మని, వైసీపీకి ఓటేస్తే మళ్లి అరాచక పాలన తలెత్తుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, శీలం నరసింహ్ గౌడ్, పూజ శివయ్య,నారాయణ, మండల తెలుగు యువత అధ్యక్షులు నన్నెపూరి శ్రీను, కోనేటి నాగరాజు, నర్సన్నపల్లె నారాయణ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 మందిపై బైండోవర్ డోర్ కేసులు నమోదు

ఖాజీపేట జనవరి 09, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 30 మంది రౌడాషీటర్ లను బైండోవర్ చేశారు. ఖాజీపేట ఎస్సై రాజ రాజేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు... పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లును మంగళవారం పిలిపించి వారి రోజువారి కదలికలను అడిగి తెలుసుకున్నారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ముందు జాగ్రత్త వారిని తహశీల్దార్ వద్ద హాజరు పరిచి బైండోవర్ చేశారు.

## భాష్యం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

బద్వేలు రూరల్, జనవరి9 (ప్రభాతవార్త )



పట్టణంలోని భాష్యం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠ శాల కరస్పాండెంట్ వెంకట సుబ్బారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కుంచాల సౌమ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో పలువురు విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనే ప్రతి సంవత్సరం జనవరి నెలలో మాత్రమే వస్తుందని, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం సూర్యుడు దక్షిణాయనమును పూర్తి చేసుకొని ఉత్తరాయణంలోకి ప్రవేశించేటపుడు సూర్యుడు మకర రాశిలోనికి సంక్రమణను సంక్రాంతి పండుగగా జరుపుకోవడం జరుగుతూ వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డెయ్య, బీరం సుబ్బారెడ్డి, జయసుబ్బారెడ్డి, రంగయ్య, ఝాన్సీ, రాణి, ఆదిలక్ష్మి, గౌరీ, గీత, శశికల, సుధ, సాయి, ప్రసన్న, సాయి, ఫాతిమా, శ్వేత, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల నిరసన

పోరుమామిళ్ల, జనవరి9 (ప్రభాతవార్త )



తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన అంగన్వాడీల నిరసన మంగళవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా వారు స్థానిక పోలీసుస్టేషన్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి మద్ధతుగా నిలిచిన సీఐటూయ జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్, అంగన్వాఈ ప్రాజెక్టుకార్యదర్శి మేరి మాట్లాడుతూ ఎస్మాచట్టాన్ని అంగన్వాడీలపై ప్రయోగించడం సరికాదని, ప్రభుత్వం తీసుకునే ఇలాంటి నిర్ణయాలకు అంగన్వాడీలు బెదిరిపోరన్నారు. కార్యక్రమంలో సీఐ టీయూమండల నాయకులు బొజ్జ చిన్నయ్య, జిల్లా కమిటి సభ్యురాలు ఓబుళా పు రం విజయమ్మ, కేవీపీఎస్ మండల నాయకులు రత్నం, ప్రాజెక్టు అధ్య క్ష, కార్యదర్శులు బసిరెడ్డి వినోదా దేవి, దస్తగిరమ్మ, జ్యోతమ్మ, శ్రీదేవి, రమా దేవి, మూడు మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## మా భూమి మాకు ఇప్పించండి

పుల్లంపేట, జనవరి 9 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో అనాసముద్రం రెవెన్యూ గ్రామలో ఎస్‌సి భూములను ఒసిలు ఆక్రమించారని, మా భూములను మాకు ఇప్పించాలని యంబలూరు సుబ్బమ్మ అనే మహిళ పుల్లంపేట తహశిల్దారుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సర్వేనంబరు 302, 364/95, 11/2లలో 60 సంవత్సరాల క్రితం నుండి తమదే భూమి అని, సుబ్బారెడ్డి అనేవ్యక్తి ఆక్రమిం చారని సుబ్బమ్మ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వికలాంగుడైన తనభర్త పెంచ లయ్యను పోషించుకుంటూ తమ కుటుంబాన్ని సాగదీస్తున్నానని, ఈ పరిస్థితుల్లో మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని సుబ్బమ్మ తహశిల్దారును వేడు కున్నారు. సుబ్బమ్మతో పాటు మరికొంతమంది వ్యక్తులు కూడా తహశిల్దారును కలిసిన వారిలో ఉన్నారు.

## పాదయాత్ర పోస్టర్ విడుదల

పుల్లంపేట, జనవరి 9 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో శ్రీ శాంతిలింగేశ్వర దేవస్థానం నందు పెంచలకోన పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లు, మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు. పెంచలకోన పాదయాత్ర బృందం అధ్యక్షులు వేలూరు నరసింహ కుమార్ మాట్లాడుతూ పుల్లంపేటలో వెలసి యున్న శ్రీ శాంతిలింగేశ్వర దేవస్థానం నుండి ఈనెల 19న శుక్రవారం ఉదయం పెంచలకోన ఆగమ పండితులచే శ్రీ ఆదిలక్ష్మి, శ్రీ చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి తిరు కళ్యాణమహోత్సవం ఉంటుందన్నారు. మరుసటి రోజున శనివారం ఉదయం 6 గంటల నుండి పెంచలకోనకు 19వ మహాపాదయాత్ర ప్రారంభమవుతుందని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పాదయాత్రతో పెంచలకోనకు రావాలనుకుంటున్నవారు రావాల్సిందిగా ఆయన కోరారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 9 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని ఆర్‌ఎస్ రోడ్డులో ఆదర్శ పాఠశాల అధినేత కంచిరాజు చెంగల్‌రాజు ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెంగల్‌రాజు మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి కులానికి సంబంధించిన పండుగలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలోని చిన్నారులు చేసిన బోగి మంట వేడుకలను పాఠశాలలోని చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విక్టరి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు


రైల్వేకోడూరు రూరల్, జనవరి 9 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరి పాఠశాల అధినేతలు నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు మహ్మద్‌బాషా ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలోని విద్యార్థులందరూ వివిధ రకాల కలర్ ఫుల్ డ్రస్సులతో పాఠశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవోపేతంగా విక్టరి పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేతలు నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డిలు చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన బోగిమంట కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా ఏర్పాటు చేసి విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయడం, పాఠశాల ప్రగతిని ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్వాదించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాము, బాలాజి, చిన్నయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 11న డయల్ యువర్ డియం

మైదుకూరు జనవరి 9,ప్రభాత వార్త




11వతేదిన గురువారం మైదుకూరు డిపో నందు దయల్ యువర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు కె.శ్రీనివాసరావు తెలిపారు. కావున ప్రయాణికులు ప్రజలు ఆరోజు ఉదయం 11గంటల నుండి 12గంటల మద్య తమ సమస్యలు లెదా పిర్యాదులను 9959225781 అను నెంబరుకు పోను చెసి తెలియ పరచవలసినదిగా కోరారు.ఈ సదవకాశంను వినియోగించు కోవలసినదిగా డిపో మేనేజరు ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించండి

సీఈ గురవయ్య

మైదుకూరు జనవరి 9, ప్రభాత వార్త



రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని సి.ఈ గురవయ్య అధికారులను ఆధేశించారు. ఈ సంధర్భంగా మంగ్లవారం స్థానిక సబ్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, అనంతరము ఆయన మాట్లాడుతూ మైదుకూరు సబ్ డివిజన్ పరిదిలోని రైతులకు నాణ్యమైన విత్యుత్తు అంతరాయం లేని విత్యుత్తు నందించాలని అడిగిన తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ రామిరెడ్డి, ఎడిఈ శ్రీనివాసులరెడ్డి ఎఈ రామభద్రయ్య పాల్గొన్నారు.

## సమాజంలో విద్యార్థుల పాత్ర కీలకం

డిఎస్‌పి విఎన్‌కె చైతన్య

రాజంపేట అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త




విద్యార్థులు సమాజ అభివృద్ధిలో, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోవాలని రాజం పేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అన్నమాచార్య ఫార్మసి కళాశాలలో ఫ్రెషర్స్‌డేలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లతో క్రమశిక్షణతో ముందుకు పోవా లన్నారు. ఎక్కడ రాంగ్‌ట్రాక్‌లో పడినా జీవితం నాశనం చేసుకుంటారని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు భవిష్యత్తును నాశనం చేస్తాయని హితవు పలికారు. మంచి స్నేహితులను ఎంచుకోవాలన్నారు. ఎంచుకున్న రంగం మీద దృష్టి సారించి తాము చదివిన విద్యా సంస్థలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావడంతో తల్లిదండ్రుల ఆకాంక్షలు కూడా నెరవేర్చాలని సూచించారు. విద్యార్థి మంచి క్రియేటర్ అయితే వృత్తిలో మంచి భవిష్యత్తు సాధిస్తారన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత, రూరల్ సిఐ మంజునాథ్‌రెడ్డి, ఎస్‌ఐ బత్సవత్సలం, అధ్యాపకులు పాల్గొన్నారు. ఫ్రెషర్స్‌డేలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శాస్త్రీయ నృత్యప్రదర్శన, డిజె సాంగ్‌లతో కేరింతలు కొట్టారు.

## చంద్రబాబుతోనే భవిషత్తుకు గ్యారెంటీ

సమన్వయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్

పెద్దమండ్యం జనవరి 9 ప్రభాతవార్త



రాష్ట్రం సుభిక్షంగా ఉండా లన్నా, ప్రజలు,రైతులు సంతోషంగా ఉండాలన్నా చంద్రబాబుతోనే భవిషత్తుకు గ్యారంటీ ఉంటుందని మాజిఎమ్మెల్యే, నియో జకవర్గటిడిపి ఇంచార్జ్ జి. శంకర్ అన్నారు. మంగళవారం మండలంలో జన సేన, టిడిపి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపి అరాచకపాలనతో ప్రజలువిసిగిపోయారని అభిద్దిసూన్యమని ప్రశ్నిస్తేకేసులుపెట్టి వేదించడం భూకబ్జాలు,దాడులు చేస్తు ప్రజలను వేధిచడం చేస్తారని ఇప్పటికైనా అరాచకపాలనపై ఉక్కుపాదం మోపాలని వచ్చేఎన్నికల్లో వైసీపిని సాగనంపాలన్నారు. మేం అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి కక్షసాధిం పులు,కేసులు,గొడవలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. అన్నారు. రాష్ట్రం అభివృద్దిచెందాలన్నా,భవి షత్తు బాగుపడాలన్నా, రైతులు,ప్రజలు సంతోషంగా ఉండాలన్నా టిడిపి అధికారంలో ఉండాలన్నారు. ఈప్రభుత్వంలో ఏం అభివృద్ధి చెందిందో మీరే చెప్పాలన్నారు. వైసీపినాయకులు వారి బందువులు బాగుపడ్డారు తప్ప సామాన్యప్రజలు బాగుపడలేదన్నారు. టిడిపి ని ఆశీర్వదించి మళ్ళీపూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి, జనసేన నాయ కలు, సురేంద్రయాదవ్, దొరస్వామినాయుడు, సాయినాద్, రాష్ట్ర ఎస్టీసెల్ మనో హర్‌నాయక్, రమణా, శ్రీనివాసులు, చిన్నరెడ్డిబాషా, మైసూర్‌శ్రీను వాసులు, శంకర్,అష్రాఫ్, రఫీ పాల్గొన్నారు.

## ఆకట్టుకోని టిడిపి సమన్వయ సమావేశం..

పెద్దమండ్యం జనవరి 9 ప్రభాతవార్త



మంగళవారం జిశంకర్ సమన్వయ సమావేశంకు ప్రజలు కార్యకర్తలు చాలావరకూ హాజరు కాక పోవడంతో సమన్వయ సమావేశం పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేదు. జనసేన, టిడిపి కలిసినా ప్రజలు నామమాత్రమే కావడంతో సమా వేశం అనుకున్న విధంగా ప్రజాధరణ కనపడలేదు.టిడిపికేడర్‌చాలా వరకూ ఉన్నా సమావేశానికి హాజరు కాకపోవడం నాయకల్లో ఉత్సాహం కనపడలేదు. మండలంలో టిడిపిమాజి మండలాద్యక్షుడు సిద్దవర ం ప్రసాద్ వర్గంరాకపోడం 17 పంచాయితీల్లో పార్టీ కార్యకర్తలు చాలామంది ఉన్నప్పటికి వారిని కలుకోక పోవడం, ఆప్రభావం ఈ సమావేశంలో స్పష్టంగా కనపడుతుందని సీనియర్ నాయకులు అంటున్నారు. బి.కొత్తకోట, అంగళ్ళ ముదివేడు, తంబళ్ళపల్లె నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు తప్ప పెద్దమండ్యం ప్రజలు,కార్యకర్తలు నామ మాత్రమే కావడం చెప్పుకో దగ్గ విషయం. టిడిపిలో పూర్వవైభం కనపడ లేదని సమావేశంకు హాజరైన జనంను చూస్తే తెలుస్తుందని,దీనికి కారణంఏంటో కార్య కర్తలు నాయకులు విశ్లేషించుకోవాల్సిన అవసరం అంటున్నారు. లేకుంటే పార్టీక్యాడర్ చాలావరకూ దెబ్బతినే అవకాశం చాలా వుంది.

## ముఖ్యమంత్రికి మేము వ్యతిరేకం కాదు

మైదుకూరు జనవరి 9,ప్రభాత వార్త



అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకం కాదని మైదుకూరు సిడిపివో కార్యాలయంలో గత 29రోజుల నుండి నిర్వహిస్తున్న నిరాహారదీక్షలో అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు గంగావతి తెలిపారు.అనంతరము ఆమె మాట్లాడుతూ కోర్టు ఆదేశాల ప్రకారం గ్రాట్యుటి పెంచాలని, మినిసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, డిశంబరు నెలలో తగ్గించిన జీతం వంటనే మాఖాతాలలో జమచేయాలని, గౌరవవేతనం వద్దు కనీస వేతనం కావాలని,సజ్జల రామక్రిష్ణారెడ్డి ద్వార కాకుండా ముఖ్యమంత్రి నేరుగా హామీ పత్రం ఇవ్వాలని, సిఎం జన్మదినం సందర్భంగా కొంతమందికి వేతనాలు పెంచిన విధంగా సంక్రాంతి పండుగ కానుకగా మావేతనాలు పెంచితే సమ్మెనుండి తప్పుకుంటా మని తెలిపారు. ఎస్మా జీవో నెంబరు 2ను రద్దు చెయాలని కోరారు. ఈ రోజు నిరాహారదీక్షలో ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి పి.శ్రీరాములు, ఏఐటియుసీ నియోజక వర్గ కార్యదర్శి ఏ.వి.శివరాం,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు జి.చెన్నమ్మ, రిజ్వాన, కె.లక్ష్మీదేవి, ఎస్.వి.చంద్రకళ, ఎల్.లక్ష్మీదేవి, పి.ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీలో వరద

ప్రొద్దుటూరు, జనవరి 09, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని కొర్రపాడు రోడ్డు వివేకానంద క్లాత్ మార్కెట్‌లో మంగళవారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్థు మేనిఫెస్టోను ప్రచారం చేస్తూ వారు కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో తేదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, వంకధార వీరభద్రయ్య, జానపాటి రామకృష్ణ, శంకర్‌రెడ్డి, రామచంద్రయాదవ్, అమూల్య, కృష్ణ, రామకృష్ణయ్య, జానకీరామయ్య, ఊట్ల గోపాల్, మార్తల భాస్కర్‌రెడ్డి, పోలంకి సురేష్, మాజీ కౌన్సిలర్లు బాలుడు, పాములేటి నరసింహులు, యర్రన్న, సోమా బాలయ్య, తలారి పుల్లయ్య, మహబుబ్ బాషా, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## జావెలిన్ త్రోలో పాలిటెక్నిక్ విధ్యార్ధి ప్రతిభ

ప్రొద్దుటూరు, జనవరి 09, ప్రభాతవార్త

జనవరి 4వ తేది నుండి 6వ తేది వరకు అనంతపురంలో జరిగిన 26వ రాష్ట్ర అంతర్ పాలిటెక్నిక్ ఆటల పోటీలలో ప్రొద్దుటూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ రెండవ సంవత్సరం చదువుతున్న జమాల్ బాష అను విధ్యార్ధి జావెలిన్ త్రోలో ప్రధమ స్థానం కైవసం చేసుకొని తన ప్రతిభ చాటాడు. రీజినల్ మీట్‌లో ప్రధమస్థానంలో నిలిచిన జమాల్ బాష రాష్ట్ర స్థాయి పోటీలలో కూడ ప్రధమ స్థానం నిలిచిన పంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్వరుడు విధ్యార్ధిని సన్మానించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మార్చిలో జరగబోయే దక్షిణాది అంతర్ పాలిటెక్నిక్ పోటీలలో కూడ విజయం సాధించాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ విభాగాధిపతి మంజునాథ్, ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ అశ్వర్థరెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బకాయిలు అడిగితే నిర్బంధాలా : యుటిఎఫ్

బద్వేలు రూరల్ జనవరి 09, ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన 18 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని, ప్రజాస్వామిక పద్దతిలో పోరాటం చేస్తున్న యుటీఎఫ్ ఉపాధ్యాయులపై పోలీసుల చేత నిర్బంధాన్ని ప్రయోగించి, అరెస్ట్ చేయడాన్ని యుటియఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ విమర్శించారు. ఆర్థిక బకాయిలు చెల్లించాలని, జనవరి 9,10 తేదీల్లో 36 గంటల దీక్ష చేస్తున్నామని 15 రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రు లకు నోటీసులు ఇచ్చినా చర్చలకు పిలిచి పరిష్కరించకుండా, ఈ రోజు ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నాకు పర్మిషన్ ఇవ్వకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను నిర్బంధించడం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయులను అప్రజాస్వామికంగా నిర్బంధించినందుకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరిం చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వ బడ్జెట్ నుంచి చెల్లించే డబ్బు కాదని, ఉద్యోగులు తమ జీతాల నుండి దాచుకున్న డబ్బులని ఆయన తెలిపారు. బకాయిలన్నీ సెప్టెంబర్ 2023లోపు చెల్లిస్తామని, ఆగస్టులో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రులు, అధికారులు చెప్పినా ఇంతవరకు ఒక్క రూపాయి చెల్లించకుండా కాలయాపన చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో, ఎలా చెల్లిస్తారో కనీసం చెప్పేవారు లేకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది యుటిఎఫ్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి విజయవాడ లోని వివిధ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, ఒకటవ తేదీ జీతాలు చెల్లించాలని, ఉపాధ్యాయుల పై నిర్బంధాలు ప్రయోగించడం మాని, ప్రజా స్వామ్య పద్ధతులలో చర్చలు జరిపి వెంటనే ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్‌తో పాటు, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధా కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, ఎస్.మస్తాన్ వలి ఉన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

ముద్దనూరు, జనవరి 09, ప్రభాతవార్త:

పులివెందులకు చెందిన ఆదిత్య బిర్లా కంపెనీ ప్రతినిధులు మంగళవారం నాడు ముద్దనూరులోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కంపెనీకి చెందిన రిక్రూట్‌మెంట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఏపీఎం ఇబ్రహీంలు కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. మొత్తం 68మంది ఇంటర్వ్యూలె హాజరు కాగా వారిలో 35మంది అర్హత సాధించి జాబ్ రిసోర్స్ పర్సన్ వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో నియామకాలు చేపట్టారని ఏపీఎం ఇబ్రహీం తెలిపారు.

## వైసిపి విజయానికి కృషి చేయండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి





ప్రొద్దుటూరు, జనవరి 09, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకులు వైసిపిపై చేస్తున్న విశ ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రజలను చైతన్యవంతం చేసి వైసిపి విజయ ఢంక మోగించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ముగింపు ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక రాజన్న భోజనశాలలో జరుపుకున్న వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైసిపి శ్రేణులతో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా వైసీపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదని కొనిఆడారు. త్వరలోనే ప్రొద్దుటూరు నియోజిక వర్గంలో రాబోయే ఎన్నికలకు సమరశంఖం పూర్తిస్తామని తెలిపారు. ప్రతి వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి ప్రచారా నికి సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా తిరిగి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. రాష్ట్ర వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రొద్దుటూరు నియోజిక వర్గం ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని 80వేలు పైచిలుకు మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ గ్రామ పాలనతో గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చిన ఘనత దేశ చరిత్ర లో సీఎం జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి నాగరాజు మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా రాచమల్లును గెలింపచుకుంటనే పేద కుటుంబాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. వైసిపి పట్టణ అధ్య క్షులు కామిశెట్టిబాబు, కోనేటి సునంద మాట్లాడుతూ జగన్ చేసిన ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి తిరిగి గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అధారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, మండల అధ్యక్షులు సాన బోయిన శేఖర్‌యాదవ్, మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా మోహిద్దీన్, కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, కమాల్‌బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, పాలగిరి ఖాజా, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌మాదిగ, మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## నేడు శ్రీకృష్ణాలయంలో ముగ్గుల పోటీలు

ప్రొద్దుటూరు, జనవరి 09, ప్రభాతవార్త

శ్రీ కృష్ణాలయ యాదవ సేవాసంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంధర్భంగా శ్రీకృష్ణాలయములో 10వ తేదిన బుధవారం మధ్యాహ్నం 2-30 నుండి 3-30 వరకు ముగ్గుల పోటీని నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలియజేశారు. కావున మహిళలందరు ఈ పోటీలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ పోటీలో విజేతులైన వారికి ప్రధమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతులుగా శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిమలను అందజేస్తామన్నారు. ఈ పోటీలో పాల్గొనువారు వారికి సహాయంగా ఒక వ్యక్తిని తోడుగా ఉంచుకోవచ్చుని, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి కూడ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 97005 04134, 94415 48717 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## సేవాగుణం చాటుకున్న మీగడ చంద్ర

ప్రొద్దుటూరు, జనవరి 09, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో అనారోగ్యంతో బాధపడు తున్న అంబటి వెంకట సుబ్బరాజును మంగళవారం ఉదయం హుటాహుటీన ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించడంలో 30వ వార్డు వైసీపీ ఇంచార్జ్ మీగడ చంద్రశేఖర్ రెడ్డి తన సేవాగుణాన్ని చాటుకున్నారు. ఈ సంధ ర్భంగా మీగడ చంద్రకు సహకరించిన కానాల భాస్కర్‌రెడ్డి, మోపూరు సుబ్బా రెడ్డి, వాలంటీర్ కళావతి, అంకాలు గారి సుబ్బమ్మ, పోసా రామకృష్ణ మరియు ఏఎన్ఎంలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఎస్ఎంఈ రాష్ట్ర చైర్మెన్‌గా రావూరు రమేష్‌బాబు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 09, ప్రభాతవార్త

ఎంఎస్ఎంఈ రాష్ట్ర చైర్మెన్‌గా రావూరు రమేష్ బాబును నియమిస్తూ ఎంఎస్ఎంఈ జాతీయ చైర్మెన్ హరి నారాయణ్ రాజ్ బార్ ఉత్తర్వులు పంపారని ఆయన మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణం వైఎంఆర్ కాలనీ కి చెందిన ఆయనకు సోమవారం ఉత్తర్వులు అందాయని, తన పదవికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

## అన్ని తామై అంత్యక్రియలు నిర్వహించిన మేఐహెల్ప్‌యూ ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 09, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన బి.వెంకటేశ్వర్లు(55) అనే వ్యక్తి భిక్షాటన చేస్తూ యాక్సి డెంట్ అయి చనిపోగా గవర్నమెంట్ హాస్పిటల్ పోలీస్ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు ఎవరు లేకపోవడం తో హాస్పిటల్ సిబ్బంది మేఐహెల్ప్‌యూ ఫౌండేషన్ ఫౌండర్ లక్ష్మన్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మెన్ మోరె లక్ష్మన్‌రావు, శ్రీకాంత్, సుబహాన్, కృప అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు పాసిశెట్టి వెంకట లక్షుమ్మ, కే.సుమన్‌బాబు, సురేష్, శ్రీరామ్, మరియు గవర్నమెంట్ హాస్పి టల్ సిబ్బంది రవి, తేజ, గంగాధర్ తదితరులకు ఏ శుభకార్యనికైన పిలవగానే వస్తారు కానీ చావుకు చాలామంది వెనుకుంటారని, తెలిసిన బంధువులు చనిపోయిన కూడ చాలామంది ఏమవుతుందో అని వెనుకడుగు వేస్తూ ఉంటూరు. కానీ మీరు మాకు ఆత్మీయుల వలె వచ్చి ఈ కార్యక్రమాన్ని చేయడం మాకెంతో సంతోషంగం అనిపించింది అని బంధువులు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృధ్ధులకు సహాయం చేయదలచిన ఎవరైన దాతలు ఉంటే ఈ నెంబర్‌కు 82972 53484 సంప్రదించాలని వారు కోరారు.

## పోలీసు అసోసియేషన్ నాయకుల అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం

టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 09, ప్రభాతవార్త

పోలీసు అసోసియేషన్ నాయకుల అవినీతిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమేనని ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కమార్ రెడ్డి తెలిపారు. మంగళ వారం స్థానిక టిబి రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఏనాడు ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్‌రెడ్డిని శత్రువుగా భావించలేదని, కేవలం రాజకీయ ప్రత్యర్థుల మేనని స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే తన ఫోన్ అలాగే ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాక్ అయిందంటూ పేస్‌బుక్ ద్వారా అసభ్యమైన ఫోటోలు ప్రచురించి తనను తన రాజకీయ జీవితాన్ని ప్రత్యర్థులు టార్గెట్ చేస్తున్నారంటూ కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌ని కలిసి పిర్యాదుచేసి, ప్రొద్దుటూరు టిడిపి నాయకులుపై తనకు అనుమానం ఉందంటూ పత్రికాముఖంగా తెలిపిన నేపథ్యంలో తాను స్పందించినట్లు తెలిపారు. తమకు గాని తమ పార్టీ నాయకులకు కానీ ఇలాంటి వాటికి తాము తమ పార్టీ ప్రోత్సహించబోదని తెలిపారు. ఏనాడు తాము ఎమ్మెల్యే రాచమల్లును శత్రువుగా భావించలేదని రాజకీయపోరాటంలో ధర్మ యుద్ధమే చేస్తున్నామని, ఎమ్మెల్యే రాచమల్లు దగ్గర ఉన్న క్రికెట్ బుకీలే ఆయన ఫోన్ హ్యాక్ చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ముందుగా ప్రతి నెల పోలీసులకు సక్రమంగ జీతాలు అందించలేని వైసిపి ప్రభుత్వంపై సంఘ నాయకులు మాట్లాడాలని, పౌరుడిగా తనకు ఏ అధికారి పైన ఫిర్యాదు చేసే హక్కు ఉందని అలాంటి తన హక్కుకు భంగం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తాను పోలీసుల సమస్యపై కూడ ప్రభుత్వాలతో పోరాడుతానని వెల్లడించారు.

## గర్భవతులు వైద్య సూచనలు తీసుకోవాలి

డాక్టర్ వల్లంకొండు అనూష

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 09, ప్రభాతవార్త

ప్రధానమంత్రి సురక్షితత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం పట్టణంలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రం టీబీ రోడ్డు నందు గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ధ్రితి హాస్పిటల్ ప్రముఖ గైనకాల జిస్ట్ డాక్టర్ వల్లంకొండు అనూణ వైద్య పరీక్షలు చేశారు. గర్భందాల్చిన వెంటనే క్రమం తప్పక వైద్యుల సూచనలు పాటించాలని అన్నారు. గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు డైట్ గురించి అవగాహణ కల్పించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్ర అధికారి హిమబిందు మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పక ఉండా హాస్పిటల్‌కు వచ్చి పరీక్షలు చేయించుకోని డాక్టర్ గారి సలహాలు పాటించుట ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కమ్యూ నిటి ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, గర్భవతులకు అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీలు ఆశాలు, యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

– గంగాధర్ నెల్లూరు ఎన్నికల పరిశీలకులు సాయి కిశోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె, జనవరి 9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాల సముచిత స్థానం కల్పిస్తూ ప్రజా జనరంజక పాలన అందిస్తోందని గంగాదర్ నెల్లూరు ఎన్నికల పరిశీలకులు వత్తలూరి సాయికిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటి కప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ అందరికీ సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీలు గౌరీశంకర్ రాజు, సుమిత్ర, జడ్పీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, తహసీల్దారు పుల్లారెడ్డి, ఎండీవో విజయారావు, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు


## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

పెండ్లిమర్రి, జనవరి 9, ప్రభాతవార్త

అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో రమాదేవి తెలిపారు. పెండ్లిమర్రి ఎగువపల్లి, మమ్మసిద్దుపల్లి గ్రామాలకు చెందిన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కడప వైద్యవిభాగం, జనవరి 9, ప్రభాతవార్త



నగరంలోని 26వ డివిజన్ మాసాపేటలో సోమవవారం కాంగ్రెస్ పార్టీలోకి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు చేరారు. వారికి ఆ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతంరెడ్డి కండువా వేసి ఆహ్వా నించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం సొంత జిల్లాలో కాంగ్రెస్ పార్టీలోకి ఈ విధంగా ప్రజలు చేరడం కార్యకర్తలు రావడం కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామ మన్నారు. గడిచిన రెండు మూడు నెలల నుంచి నగరంలో ప్రజలు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ ఛైర్మన్ లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మధురెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు కుళాయప్ప, హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

## 15వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, జనవరి 9, ప్రభాతవార్త

నగరంలోని 15వ డివిజన్‌లోని సరోజినీ నగర్ మెయిన్ రోడ్డు నుంచి పవన్ కల్యాణ్, బాబు స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డి, కడప ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్, జనసేన నాయకులు, నవనీశ్వర్‌రెడ్డి, ప్రసాద్, రెడ్డయ్య రాయుడు, సురేష్, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, తెదేపా నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మహబూబ్‌బాషాకు ఘన సన్మాన సత్కారం

కడప వైద్యవిభాగం, జనవరి 8, ప్రభాతవార్త



సహస్రాబ్ది గాయకుడు పద్మశ్రీ మహమ్మద్ రఫీ 99వ జయంతి ఉత్సవాల సందర్భంగా కడప నగరంలోని పెద్ద దర్గా సమీపంలో ఉన్న జీఎంఆర్ లాడ్జిలోని సమావేశ హాలులో సంగీత్ సాగర్ అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్ర రఫీ అవార్డు గ్రహీత షేక్ మహబూబ్ బాషా (రఫీ బాషా)కు ఘన సన్మానం సత్కార కార్యక్రమం జరిగింది. సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పాల్గొని మాట్లాడూరు. ఆయన పాటలను కొనియాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు సీని యర్ గాయకులు సయ్యద్ నయీం, అస్గర్ హుసేన్, హ్యూమన్ బాషాలు మాట్లాడారు. ఆంధ్ర రఫీ అవార్డు రావడం ఆనందదాయక మన్నారు. అనంతరం ముఖ్య అతిథి సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ గాయకుడు మహబూబ్ బాషాను ఘనంగా సన్మానించి మెమోంటోతో సత్కరించారు. కార్యక్రమంలో గాకులు గౌస్‌మోదీన్, ఆరీఫ్‌ఖాన్, మదార్ సాహెబ్, తాహీర్ అలీ, బీటీని రఫీక్‌ఖాన్, ఆజాం పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించేంత వరకు తగ్గేదేలా

లక్కిరెడ్డిపల్లె, జనవరి 9, ప్రభాతవార్త



తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ వర్కర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లక్కి రెడ్డి పల్లె పాత ఐసీడీఎస్ ఆఫీసు ఎదుట గత 29 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు నిరసన చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్టు అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శులు సుకుమారి, ప్రభావతిలు మాట్లాడుతూ 29 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచి సమ్మెను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రుక్మిణి, నాగమణి, శారద పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం

– ఎమ్మెల్సీ రామచంద్రయ్య

కడప వైద్యవిభాగం, జనవరి 9, ప్రభాతవార్త



ఏపీకి అనుభవమున్న చంద్ర బాబు పరిపాలన అవసరమని, రాష్ట్రం అన్ని విధాలా బాగుండాలంటే ప్రజలు చంద్రబాబును గెలిపించాలని ఎమ్మెల్సీ రామచంద్రయ్య, టీడీపీ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి కోరారు. సోమవారం శంకరా పురంలో వారు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి చంద్రబాబు మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్‌ఎడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉదారత చాటుకున్న ఉపాధ్యాయులు

– ఎస్ఎస్ఏ సిబ్బందికి రూ.1.05 లక్షల సరుకులు పంపిణీ

బి.కొత్తకోట, జనవరి 9, ప్రభాతవార్త



రెండు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న బి.కొత్తకోట మండల విద్యాశాఖ కార్యాలయంలోని సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి సంక్రాంతి కానుకగా రూ.1.05లక్షలు విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. స్థానిక సర్వశిక్షా అభియాన్ సిబ్బంది సీఆర్‌పీలు నెల రోజులుగా తమ సమస్యల పరి ష్కారం కోసం సమ్మె చేస్తున్నారు. దీనికి తోడు రెండు నెలలుగా వారికి జీతాలు రాకపోవడంతో మరింత ఇబ్బంది పడుతున్నారు. వీరి ఇబ్బందులను గుర్తించిన మండలంలోని ఉపాధ్యాయుల సంఘాల నాయకులు ఉపాధ్యాయుల సంఘాల నాయకులు ఉపాధ్యాయులను సంప్రదించారు. దీంతో మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ వంతు సాయంగా ఆర్థిక సాయాన్ని అందించారు. దీంతో రూ.1.05లక్షల విలువైన సరుకులు పంపిణీ చేశారు. తమకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని అంగన్‌వాడీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భాస్కర్, భువనేశ్వరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సర్వశిక్షా అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సమతా సంకల్పం విజయవంతం

కలికిరి, జనవరి 9, ప్రభాతవార్త



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయంలో మంగళ వారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన జరిగిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమం విజయవంతమైంది. ఈనెల 19వ తేదీ స్వరాజ్ మైదానం విజయ వాడ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కలికిరి మండలంలోని 14 పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వ హించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టి రిజి స్ట్రేషన్ చేయడం జరిగింది. మర్రికుంటపల్లె పంచాయతీ కార్యాలయంలోని స్థానిక పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయం కార్యదర్శి జనీఫారాణి, సచివా లయ సిబ్బంది, వాలంటీర్లు మండలంలోని అన్ని పంచాయతీల్లో కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఈవోఆర్డీ పరశురాం, పంచాయతీ కార్యదర్శులు గోపీ, మయూరి, రెడ్డిప్రసాద్, హిమబిందు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బాబూ స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

కలికిరి, జనవరి 9, ప్రభాతవార్త



మండలంలోని పారపట్ల పంచాయతీలో మంగళవారం పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి బాబూ స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ తెదేపా మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తమ గ్రామానికి వచ్చిన తమ నాయకుడు కిశోర్‌కుమార్‌రెడ్డికి తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, తెదేపా నాయకులు సతీష్‌కుమార్‌రెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, రామకొండా రెడ్డి, వెంకట నారా యణరెడ్డి, కె.సహదేవరెడ్డి, కృష్ణారెడ్డి, రాజంపేట పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, మేడికుర్తి మాజీ ఎంపీటీసీ జనార్ధన్‌గౌడ్, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్తేశ్వర్, నాయకులు కొటాల చల్లయ్య, రాజంపేట పార్లమెంటు టీడీపీ రజక సంఘం అధ్యక్షులు జ్ఞాన మూర్తి, చీకటిపల్లె మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, స్వరూప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్యాస్ బుక్ చేసుకుంటేనే ఇంటి వద్దకు సరఫరా

– సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్

రామాపురం, జనవరి 9, ప్రభాతవార్త

గ్యాస్ సిలిండరును అవసరమైన వినియోగదారులు ముందుగానే గ్యాస్ కార్యాలయ నంబరుకు బుక్ చేసుకుంటేనే వినియోగదారుని ఇంటి వద్దకు సిలిండర్లను సరఫరా చేస్తారని కడప, అన్నమయ్య జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో మంగళవారం వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కడప అన్నమయ్య సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్యాస్ వినియోగదారులు తమ ఇంట్లో గ్యాస్ అయిపోయిన వెంటనే గ్యాస్ కార్యాలయం నంబరుకు బుక్ చేసుకోవాలన్నారు. మండలంలో గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే ఉజ్వల గ్యాస్‌లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాయలసీమ సంయుక్త కార్యదర్శి సీవీ సుబ్బారెడ్డి, ఇండియన్ గ్యాస్ యజమాని మేనేజర్ రమణారెడ్డి, ఈవ్వరమ్మ, గ్యాస్ డెలివరీ బాయ్స్ వంశీ ధనుంజయరెడ్డి, శివ కుద్దుష్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టరు ఆవిష్కరించిన ఎమ్మెల్యే రవిరెడ్డి

కడప కార్పొరేషన్, జనవరి 9, ప్రభాతవార్త

డా.బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని శృతి వనంను ఈనెల 19వ తేదీన విజయవాడలో ఆవిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే పోచమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కడప వైసీపీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పోస్టరును ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, వైఎస్ఆర్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, కార్పొరేటర్లు బాలస్వామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బండి ప్రసాద్, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీరాములు, బండి రమణ, చందన్, శ్యాంసన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీయూ క్యాలెండర్లు ఆవిష్కరణ

బి.కొత్తకోట, జనవరి 9, ప్రభాతవార్త

రాష్ట్ర ఉపాధ్యాయులు సంఘం (ఎస్టీయూ) నూతన సంవత్సరం క్యాలెండర్లు ఎంఈవో రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారి చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఎస్టీయూ క్యాలెండరును ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. నూతన సంవత్సరం క్యాలెండరులు, డైరీలు అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట మండలం ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో కెఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

కడప జనవరి 09, ప్రభాతవార్త




కే.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీ.టెక్ చివరి సంవత్సరం 2024 లో ఉత్తీర్ను లైన సివిల్, మెకానికల్,ఈ.ఈ.ఈ చదువుతున్న విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. కళాశాలలో ప్రముఖ బహుళ జాతీయ సంస్థ అయిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (హైదరాబాద్) కంపెనీ వారు శుక్రవారం(05.01.2024) వ తేదీన నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికలలో వివిధ బ్రాంచ్‌ల నుండి సివిల్-43, ఈఈఈ -03, మెకానికల్-20, మంది మొత్తం 66 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేశారు. సెలెక్ట్ అయిన వారికి ట్రైనింగ్ కాలవ్యవధిలో ఏడాదికి వేతనంతో పాటు ఉచిత రవాణా, భోజన వసతి కల్పించనున్నట్లు తెలుపుతూ బీ టెక్ ఉత్తీర్ణులై, ట్రైనింగ్ అనంతరం విద్యార్థులకు ఏడాదికి ఐదు లక్షల రూపాయల వేతనం ఉంటుండడంతో పాటు కంపెనీలో రిపోర్ట్ చేయాలని తెలియజేసారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ట్రీసరరీ కందుల రాజేశ్వరమ్మ , వైస్ ఛైర్మెన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) , అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్ , అభినందించారు. కార్యక్రమంలో కళాశాల,ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, వివిధ విభాగాధిపతులు, హ్యూమన్ రీసోర్సెస్ సిబ్బంది ఎం. నరేష్ కుమార్, కే. శేఖర్ కుమార్ టెక్నికల్ సిబ్బంది నరేష్ వేములపల్లి, వజ్రాల నవీన్, ఎ.వి.వి. సుబ్బారావ్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ అర్.నాగరాజు, హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ లీనా రాస్తాపూర్, ట్రైనింగ్ ఆండ్ ప్లేస్మెంట్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మనం చేసిన అభివృద్ధిని చేరవేయండి

ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 9, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేసిన చారిత్రాత్మక సేవలను వాలంటీర్లు ప్రజలకు వినియోగించాలని ఎంపీపీ అనసూయ నారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌లో మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ఆధ్వర్యంలో గుండ్లపల్లి, కొట్టాల, జుంజురపెంట వాలంటీర్ల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచులు మౌలాలి, సహదేవరెడ్డి, చిన్న రాయుడులు మాట్లాడుతూ మా పంచాయతీలలో రాష్ట్రాభివృద్ధి పథకాలు ప్రతి గడపలో సాక్షాత్కరిస్తున్నాయని ముఖ్యంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఇచ్చిన సహకారంతో పంచాయతీలలో ఘననీయమైన అభివృద్ధికి ముందడుగు వేసినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో సైతం వాలంటీర్లు ప్రతి నిరుపేద కుటుంబానికి మనం అందించిన నిస్వార్థ సేవను వారికి తెలియజేసి చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్లు కోటిరెడ్డి, కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రవి నాయక్, మండలంలోని గుండ్లపల్లి కొటాల, జంజురపెంట వాలంటీర్లు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ

కడప వైద్యవిభాగం, జనవరి 9, ప్రభాతవార్త

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తమ వంతుగా తోడ్పాటు అందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కళాకారుల సంఘం నాయకులు తెలిపారు. కడప నగరంలోని ఏపీ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తూరు గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం కడప కోఆపరేటీవ్ కల్యాణ మండపంలో 2024 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు బత్తల లింగమూర్తి, గోవిందు నాగరాజు పాల్గొన్నారు. సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గురుస్వామి, రాష్ట్ర నాయకులు మల్కాపురం కనకారావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సంఘం పని చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో అధి కార ప్రతినిధి తొండూర్, సూరిబాబు, యలమంద, రాయచోటి మార్కెట్ యార్డు ఛైర్మన్ వెంకటేశ్వర్లు, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఖాదర్‌బాషా, కల్యా సుధాకర్, త్రివిక్రం పాల్గొన్నారు.

## ఫైనాన్స్ ఉద్యోగిని వ్యవహారంపై పోలీసుల విచారణ

కడప క్రైం, జనవరి 9, ప్రభాతవార్త

కడప నగరంలోని అప్సరా కూడలి సమీపంలోని ఓ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి సౌజన్య వ్యవహారంపై పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టారు. ఆమె ఎంత మంది దగ్గర బంగారు ఆభరణాలను తీసుకొని తమ సంస్థలో తాకట్టు పెట్టింది. ఏ మొత్తంలో వడ్డీలకు ఆశ చూపి ఎలా మాయ చేసిందో తెలుసుకునేందుకు దర్యాప్తు చేస్తున్నారు. త్వరలో ఆమెను అదుపులోకి తీసుకొని విచారించనున్నట్లు సమాచారం.

## భూ హక్కుల చట్టంను రద్దు చేయాలి

దువ్వూరు, జనవరి 9, ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు భూములకు స్థలాల విషయంలో న్యాయపరంగా నష్టం చేకూర్చేవిధంగా తీసుకొచ్చిన భూ హక్కుల చట్టం-2023 ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేయాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు రమణ అన్నారు. మంగళవారం రైతు సేవా సమితి సభ్యులతో కలిసి తహసీల్దారు రమాకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన చట్టం వల్ల సాధారణ, ప్రజలకు, రైతులకు నష్టం జరుగుతుందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే తమకు ఉపయోగపడుతుందని ప్రతిపక్షం లోని పార్టీలు కూడా వ్యతిరేకించడం లేదన్నారు. కార్యక్రమంలో రైతు సేవా సమితి నాయకులు సీతారాముడు, అశోక్, నాగిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## 76 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు

దువ్వూరు, జనవరి 9, ప్రభాతవార్త

స్థానిక పీహెచ్‌సీ నందు మంగళవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం కింద 76 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు డా.సురేష్‌బాబు, వికసిత, రోహిణిలు తెలిపారు. పీహెచ్‌సీకి వచ్చిన గర్భవతులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యేలా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వీరిలో 16 మంది కష్టతరమైన గర్భిణీలున్నట్లు తెలిపారు. వీరికి అదనంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మేరీసువర్ణ, రాజగోపాల్, ఆశా, ఏఎన్ఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సంబేపల్లె, జనవరి 9, ప్రభాతవార్త

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని మోటకట్ల విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదురుగా మంగళవారం రాత్రి ఆగి ఉన్న లారీని ఢీకొన్న సంఘటనలో గోటూరి నరేష్(19) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం బండకాడపల్లికి చెందిన నరేష్ రాయచోటి ఏజీ గార్డెన్‌లో కాపురం ఉన్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనంలో రాయచోటి నుంచి తన స్వగ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి నారాయణ అయిదు సంవత్సరాల క్రితం ఆరోగ్యం బాగా లేక మృతి చెందినట్లు తెలిపారు. తల్లి దేవి జీవనోపాధి కోసం కువైట్‌లో ఉన్నట్లు తెలిపారు. ప్రమాద విషయం తెలుసుకున్న బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై ఆగి ఉన్న లారీకి ఇండికేటర్లు వేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం..

కడప వైద్యవిభాగం, జనవరి 9, ప్రభాతవార్త



నారా చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీడీపీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాబూ ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బాలికల జూనియర్ కళాశాల ఎదుట ఉన్న దుకాణాల నుంచి ప్రారంభించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ టీడీపీ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు మాట్లాడుతూ సైకో పాలనలో అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబు, పవన్‌కల్యాణ్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తెదేపా గెలుపు ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ జయరాంరెడ్డి, పాలకొండ గుడి మాజీ ఛైర్మన్ బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవెలకుంట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య, మహిళా నాయకురాలు నిర్మల, ఉమాదేవి, మల్లేశ్వరి దేవి, అమరావతి, తెదేపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు క్లస్టర్లు, యూనిట్ డివిజన్ ఇన్‌ఛార్జిలు వార్డు అధ్యక్షులు నగర నాయకులు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొని విజయవంతం చేశారు.

## నల్ల గంగమ్మ హుండీ లెక్కింపు

సంబేపల్లె, జనవరి 9, ప్రభాతవార్త

సంబేపల్లె గ్రామంలోని దేవరాయి నల్లగంగమ్మ తల్లి హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించినట్లు ఆలయ ఈవో కొండారెడ్డి తెలిపారు. హుండీ ద్వారా 1,22,340 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. సెంబరు 27వ తేదీ నుంచి నేటి వరకు హుండీ ఆదాయం లెక్కింపు జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని ఏపీజీబీ ఆలయ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. హుండీ ఆదాయ లెక్కింపులో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

సంబేపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సంబేపల్లె గ్రామం కృష్ణబాబు నగర్‌కు చెందిన కటారు వవెంకటరమణ(30) సోమవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు కృష్ణబాబు నగర్‌కు చెందిన కటారు వెంకటరమణ సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించి 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోస్టు మార్టం నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రమాదాన్ని గ్రహించి స్పందించిన పోలీసు అధికారులు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 9, ప్రభాతవార్త

రాజీవ్ సర్కిల్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఫోలు కింది భాగం పూర్తిగా దెబ్బతిని వైర్ల సహాయతో వేలాడుతూ ఉండగా కమాండ్ కంట్రోల్ సిబ్బంది ప్రొద్దుటూరు ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీంకు తెలియడంతో వెంటనే ట్రాఫిక్ సీఐ యుగంధర్ మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమణయ్య, మున్సిపల్ శాఖకు చెందిన సిబ్బందిని అక్కడకు పంపించారు. మున్సిపల్ సిబ్బంది రాజీవ్ సర్కిల్‌కు చేరుకొని ప్రజలకు ప్రమాదం, స్థాయిలో ఉన్న ఆ పోలును క్రేన్ సహాయంతో అక్కడ ఉన్న ఆటో డ్రైవర్ల సహాయంతో చాకచక్యంగా వైర్ల సహాయంతో వేలాడుతున్న సిగ్నల్ ఫోలును కిందికి దించి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రమాదంలో ఉన్న ఫోలును సీసీ కెమెరా ద్వారా పరిశీలించి ఆ ఫోలును తొలగించేందుకు ప్రజలు, పోలీసు అధికారులను మున్సిపల్ అధికారులను అభినందిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కడప క్రైం, జనవరి 9, ప్రభాతవార్త

కడప నగర శివవార్లలోని కడప-రాజంపేట బైపాస్ రోడ్డులో ఈనెల 8వ తేదీన మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇరువురిని వెనక వైపు నుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో శ్రీధర్(47) అనే వ్యక్తి మృతి చెందాడు. ప్రొద్దుటూరు రుద్రవరానికి చెందిన శ్రీధర్ గత కొంత కాలంగా తిప్పిరెడ్డిపల్లెలో ఉంటూ మైదుకూరు సైకిల్‌షాపులో పని చేస్తున్నాడు. ఈనెల 8వ తేదీన తన గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తితో కలిసి మోటారు సైకిల్‌లో తిరుమల దైవ దర్శనానికి బయలుదేరాడు. కడప నగర శివార్లలోకి వెనుకవైగా మహారాష్ట్రకు చెందిన లారీ వచ్చి ఢీకొనడంతో శ్రీధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో మృతదేహాన్ని రిమ్స్ మార్చురీలో ఉంచారు. చిన్నచౌకు ఎస్సై రవికుమార్, మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తేజస్వినికి రాష్ట్రస్థాయి థాయ్‌క్వాండో రజిత పథకం

### జాతీయ స్థాయికి ఎంపిక

రైల్వేకోడూరు,అర్బన్,జనవరి 9,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతున్న హస్తి తేజస్విని కరాటే థాయిక్వాండో అండర్ 19 కింద రాష్ట్ర స్థాయి గెలు పొంది,రజిత పథకాన్ని సాధిం చింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మంగళవారం రజిత పథకాన్ని తెచ్చిన విద్యార్థినికి సన్మార సభ ఏర్పాటు యేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రైల్వే కోడూరు సిఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. ముందు శరీర ద్రుడత్వాన్ని పెంచుకుని, ఆరోగ్యంగా ఉండి మంచి చదువును అభ్యసించాలన్నారు.థాయ్‌క్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో కోడూరుకు చెందిన బాలిక రజిత పథకం తేవడం కోడూరు మండలానికి కాదు అన్నమయ్య జిల్లాకు కూడా ,ఏపీ రాష్ట్రానికి కూడా గర్వకారణం అన్నారు. జాతీయ స్థాయిలో కూడా బాగా రాణించి,బంగారు పథకాన్ని సాధించాలని ఆయన దీవించారు. అనంతరం జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శారద మాట్లాడుతూ ఇటీవల మధ్య ప్రదేశ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తేజస్విని పాల్గొని రజిత పథకాన్ని సాధించి పెట్టడం కోడూరికి గర్వకారణం అన్నారు. 67వ స్కూల్స్ గేమ్స్ అండ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలు గత ఏడాది తోమ్మిది నుంచి 11 వరకు జరిగాయన్నారు. ఎస్‌వి కళాశాల విద్యార్థిని తేజస్విని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ మా కళాశాల నుంచి ఎంపికైన తేజస్వినికి విద్య పూర్తయ్యే వరకు అన్ని ఫీజులు ఎస్వీ కళాశాల యాజమాన్యమే భరిస్తుందని తెలిపారు. 2024లో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో రాణించి, స్వర్ణ పథకం సంపాదించి. కళాశాలకు రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశ స్థాయిలో పేరు తేవాలని కోరారు.

## భూపేష్ సమక్షంలో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

ముద్దనూరు, జనవరి 09, ప్రభాతవార్త



ముద్దనూరు మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన లింగందిన్నె నాగిరెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, గంగిరెడ్డి, పోలిరెడ్డి, వెంకట రామిరెడ్డి, శివరామిరెడ్డిలతో పాటు మొత్తం 30కుటుంబాలు మంగళవారం నాడు జమ్మలమడుగు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధ ర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరినవారు సైనికులు లాగా పనిచేసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటువేసి తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, వేల్పుచర్ల బాబు, గోపాలకృష్ణయ్య, పెద్దబాబు, నాగేం ద్ర, ఓబుల్‌రెడ్డి, తులసయ్య, రాజా, ఆంజనేయులు, ఓబులేసు ముద్దనూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షను తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖాధికారి

చాపాడు, జనవరి 09, ప్రభాతవార్త



మండలంలోని వెదురూరు సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్నా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ కే.నాగరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్నా సురక్ష కార్య క్రమంను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రజలకు వైద్యపరంగా ఏమేమి అవసరమో డాక్టర్ తెలుసుకొని స్పెషలిస్టు డాక్టర్లకు చూపించి చికిత్స అందించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్య క్రమంలో భాగంగా మంచాన ఉన్న రోగుల గృహ సందర్శణ, అంగన్వాడీ కేంద్ర సందర్శణ, పాఠశా లలో వైద్య కార్యక్రమం, ప్రసూతి ఆరోగ్య సంరక్షణ సేవలు వంటి ముఖ్యమైన ఆరోగ్య విశయాలపై సూచనలు, సలహాలు తెలియజేశారు. ముందుగా మండల అధ్యక్షులు లక్షుమయ్య ప్రజలకు జగనన్నా ఆరోగ్య సురక్ష కిట్లను ఎంపీడీఓ శ్రీధర్ నాయుడుతో కలిసి పంపిణి చేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఓబులేస్, డాక్టర్ కావ్య మాధురి, ఆరోగ్య విస్తరణ అధికారి రాఘవయ్య, పంచాయతీ సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మామిడిలో సస్యరక్షణ చర్యలు

వేంపల్లె, జనవరి 9, ప్రభాతవార్త



మామిడిలో సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్దతలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి రెడ్డెయ్య పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లె మండలంలోని అలిరెడ్డిపల్లెలో రైతులు సాగుచేసిన మామిడితోటలను ఆయన పరిశీలించారు. రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పూత రావడం, రాత్రివేళల్లో చల్లని వాతా వరణం, పగటి పూట ఎక్కువ ఉష్ణోగ్రతలపై ఆధారపడి ఉంటుందన్నారు. వాతావరణ పరిస్థితులు కొమ్మల్లోని హార్మోన్ల నిష్పత్తి కొమ్మకు తగినంత వయసు అనేది పూత రావడానికి ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. మామిడిలో పూత నుండి కోత వరకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, రైతులు ఆచరించాల్సిన సస్యరక్షణపై వివరించారు. కార్యక్రమంలో రైతుభరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

వేంపల్లె, జనవరి 9, ప్రభాతవార్త

వేంపల్లె మండలంలోని బక్కన్నగారిపల్లెలో సామాజిక సమతా సంకల్పం అను కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల గురించి ఎంపీడీవో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లయ్య, ఎంపీటీసీల వరాలమ్మ, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 09, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ సర్కిల్, పాత బస్టాండ్ ప్రాంతాలలో మంగళవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, వెలవలి పద్మనాభరెడ్డి, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, టీఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, బండారు గుర్రప్ప, పొట్టిపాడు గంగాధర్, కెవి కృష్ణారెడ్డి, కరీముల్లా, సురసుర శ్రీనివాసులు, సూరి, మధు, పుల్లయ్య, పెన్నానగర్ మజీద్, మేరువామూర్తి, రాఘవ, దినేష్, నందమూరి షరీఫ్, రజకసంఘం రమణ టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కతి సాంప్రదాయాలలో మహిళల పాత్రే కీలకం

పీలేరు, జనవరి 09 ప్రభాతవార్త



భారతీయ సంస్కతి సాంప్రదాయాల మనుగడలో మహిళల పాత్ర కీలకమని తెదేపా మహిళలకు ప్రత్యేక స్థానం కల్పించిందని తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కటువకాలువ వీధి, శ్రీనాథపురం కాలనీ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటా కరపత్రాలను అందజేసి తెదేపా మేనిఫెస్టోలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాన్ని వివరించారు. ఆయనకు పలు వీధులలో మహిళలు, ప్రజలు హారతులతో శాలువలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో మహిళలకు ఒక ప్రత్యేకస్థానం ఉందని మహిళలు జగతికి మూలం, ప్రగతికి ఆధారమని మహిళలను గౌరవించలేని సమాజం వ్యర్థ మన్నారు. తెదేపా మహిళలకు ప్రత్యేక స్తానం కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకొని దీపం పథకం ద్వారా గహిణీలకు ఏటా 3 సిలిండర్‌లు ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు స్థానికంగా బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడానికి తెదేపా శ్రీకారం చుట్టిందని అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే మరిన్ని పథకాలతో మహిళలకు పెద్దపీఠ వేయ నుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా, జనసేన శ్రేణులు, నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర త్రోబాల్ పోటీలకు శ్రీవేద విద్యార్థులు ఎంపిక

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :



విజయవాడలో గతనెల 21, 22తేదీల్లో జరిగిన త్రోబాల్ పోటీలలో శ్రీవేద పాఠశాల విద్యార్థులు మోక్షిత, రజియా, అంజలు ఎంపికయ్యారు. త్రోబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి తమిళనాడులోని కొయం బత్తూరులో జరిగే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఛైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆర్.లక్ష్మినారాయణరెడ్డి అభినందిస్తూ మాట్లాడారు. విద్యార్థులు ఎన్నో ఉన్నతశిఖరాలను అదిరోహించాలని కొనియా డారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మహేంద్ర, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేంద్రరెడ్డిలు పాల్గొన్నారు.

## భిక్షాటన చేస్తూ కార్మికులు వినూత్న నిరసన

### ఏడవ రోజుకు చేరిన కార్మికుల సమ్మె

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :



సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ పారిశుద్ధ్యకార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద గత ఏడు రోజులుగా సమ్మె చేపడుతున్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం నుంచి బెంగుళూరు బస్టాండుమీదుగా బిక్షాటన చేస్తూ వినూత్న నిరసనలు చేపట్టారు. వీరికి సంఘీభావంగా సిపిఐ, ఏఐటియుసి నాయకులు తెలిపారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్వ వర్రి సురేష్‌కుమార్‌లు మాట్లాడతూ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని గత ఏడు రోజులుగా సమ్మె చేపడుతుంటే ప్రభుత్వంలో స్పందన రాలేదన్నారు. ప్రభుత్వం చర్చలపేరుతో కాలక్షేపం చేస్తున్నారని తెలిపారు. కార్మికులకు జగన్‌మనోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. పాలకవర్గం బెదిరింపులతో సమ్మెను విరమింప చేయబోమని సమస్యలు పరిష్కరిస్తేనే విరమింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు వృద్విరాజ్, వరప్రసాద్, ఇంద్రాణి, తిరుమలప్ప, గోపాల్, నాగరాజు, లోకేష్, కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మాను రద్దు చేయాలి

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :



అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాను రద్దు చేయా లని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బెంగుళూరు బస్టాండులో అంగన్‌వాడీ కార్యకర్తలు, కార్మిక, వ్యవసాయ, రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మాను ప్రయోగించి నిరంకుశ పాలనను ముఖ్యమంత్రి నిరూపించుకొందన్నారు. సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం అరెస్టు చేయించి నిర్భందించడం భావ్యం కాదన్నారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం పరిష్కరించక పోతే ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతి యుతం గా సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి స్పందించకపోవడం భావ్యం కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రదీఫ్‌శర్మ, రెడ్డిప్రసాద్, చాంద్‌బాషా, అశోక్, వీరప్ప, చలపతి, భాగ్యమ్మ, లక్ష్మిదేవి, అనసూయమ్మ పాల్గొన్నారు.

## సెలవుల్లో పాఠశాలలు నిర్వహించడంపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె, జనవరి 9 ప్రభాతవార్త :

సెలువుల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహించడంపై పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ ఫిర్యాదు చేశారు. మంగళవారం పట్టణంలోని పలు పాఠశాల లను బహుజన యువసేన ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సెలవులను ఈనెల 18వరకు ప్రకటించార న్నారు. అయితే కొన్ని ప్రైవేటు,కార్పోరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఖాతరు చేస్తూ పాఠశాలలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ పాఠశాలలపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు సచివాలయాల ప్రారంభోత్సవం

రామసముద్రం, జనవరి 9 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని పలు పంచాయితీల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సచివాలయాలు రూపుదిద్దుకొంటున్న గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలను ఎమ్మెల్యే నవాజ్‌బాషా ప్రారంభించనున్నట్లు మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి తెలిపారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వైసిపి కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

## పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

ములకలచెరువు, జనవరి 9 ప్రభాతవార్త :



టిడిపి చేపట్టిన కార్యక్రమాలను తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని ప్రజల్లోకి వెళ్లాలని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నియోజక వర్గం జయచంద్రా రెడ్డికి ఆదేశిం చారు. మంగళవారం ఆహ్వానం మేర కు హైదరాబాద్‌లో లోకేష్‌ని జయ చంద్రారెడ్డి కలవడం జరిగింది. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిని ముందుండి నడిపించాలని ఆదేశించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రాజకీయ అంశాలు, నెలకొన్న పరిస్తితులపై చర్చించారు. కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని పార్టీ కార్యక్రమా ల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో తంబళ్ళపల్లె కోటపై టిడిపి జెండాను ఎగురవేసే విధంగా ప్రణాళికలు సిద్దం చేయాలని సూచించినట్లు తెలిపారు. లోకేష్‌ని కలిసిన వారిలో మంత్రి గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

## ప్రజలకు వరంగా మారిన జగనన్న సురక్ష

ములకలచెరువు, జనవరి 9 ప్రభాతవార్త :



జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరంగా మారిందని జడ్పిటిసి మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కథురి నాథుని కోటలో జగ నన్న సురక్ష-2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వైద్యాధి కారులు, వైద్యపరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు గ్రామంనుంచి వెళ్ళి ఆసుపత్రిలో వైద్యసేవలు పొందేందుకు ఇబ్బందులు పడేవారని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపి డిఓ పోలప్ప, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో టిడిపి జెండాను ఎగుర వేయాలి

### మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్

కురబలకోట, జనవరి 9 ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లో తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి చంద్రబాబును సిఎం చేయాలని టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం బాబు షూరిటి, భవిష్యత్తుకు గ్యారింటి అనే కార్యక్రమాన్ని కురబలకోట మండలం అంగళ్ళులో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. టిడిపి అదినేత చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల్లో మెన్‌పేస్టును ప్రజలందరికి వివరించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. నాయకులు, కార్యకర్తలు ఈ పథకంపై గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న వందరోజుల్లో టిడిపి విజయానికి కలసికట్టుగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్లమెం టు బిసి సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ వైజి.రమణ, రెడ్డిశేఖర్, లక్ష్మన్న పాల్గొన్నారు.

## చంద్రబాబును సిఎంగా చేయడమే లక్ష్యం

కురబలకోట, జనవరి 9 ప్రభాతవార్త :

చంద్రబాబును సిఎంగా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి బాలసుబ్రమణ్యం సూచించారు. ఆయనను అంగళ్ళులో మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో అన్నివర్గాలకు అతీతంగా సమిష్టిగా పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఆయనను రాజంపేట పార్లమంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో బొగ్గుభాస్కర్, జీవరత్నం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### వీసీకే పార్టీ రాష్ట్ర నేత శ్రీనివాసులు డిమాండు



పీలేరు, జనవరి 09 ప్రభాతవార్తః జగన్ ప్రభుత్వం వల్ల నాలుగున్నర ఏళ్లుగా ప్రజలు కోల్పోయినవన్నీ ఎన్నికల నోటిఫికేషన్‌లోగా వడ్డీతో సహా తిరిగి ఇచ్చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బాస్ నాయకులతో కలిసి కలికిరిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ కాపు తదితర కార్పోరేషన్లకు వెంటనే నిధులు మం జూరు చేసి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిం చాలని జంబో నోటిఫికేషన్ ఇచ్చి పెద్ద సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కాంట్రాక్టు- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగు లను పర్మనెంటు చేయాలని, ఇచ్చిన మాట ప్రకారం అంగన్ వాడీ ఉద్యోగుల జీతాలు పెంచాలని, ఇండస్ట్రీయల్ డిపార్టు మెంటుకు నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలు, ఇతర రాయితీలు వెంటనే చెల్లించాలని, సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగంపై విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగా తెచ్చిన భూ చట్టాన్ని రద్దు చేయాలని , మద్యపాన నిషేదం హామీని ఎన్నికల నోటిఫికేసన్ వచ్చేలోగా అమలు చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పొందే హక్కుకు భంగం కలిగించే జీవోను రద్దు చేయాలని ఈసందర్భంగా వీరు డిమాండు చేశారు. కార్యక్రమంలో బాస్‌సేన, వీసీకే పార్టీ నాయ కులు కష్ణయ్య, గురునాథ, చౌడప్ప, హరినాథ, ఎర్రబల్లి, మల్లికార్జున, గురవయ్య, సిద్దయ్య నరసింహులు, గంగాధర్ పాల్గొన్నారు.

## చీకట్లను చీల్చిన జ్ఞాన కిరణం ఫాతిమా షేక్

పీలేరు, జనవరి 09 ప్రభాతవార్త

ప్రాచీనకాలంలో విద్య సామాన్యులకు అందని ద్రాక్షగా ఉండేదని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్, రాయలసీమ జిల్లాల సహాయ కార్యదర్శి సుభాష్ అన్నారు. స్తానిక మాలమహానాడు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో ఫాతిమా 193 జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన కాలంలో విద్య సామాన్యులకు అందని ద్రాక్షగా ఉండేదని కేవలం అగ్రకులాల వారు మాత్రమే విద్యాభ్యాసం చేయడానికి అర్హులుగా పరిగణించబడేవారు మిగిలినవారెవరు చదువుకు అర్హులు కారు, శూద్రులు, దళితులు, మహిలలు విద్య నేర్చుకోవడం నేరం, పాపం, సనాతన మతసాంప్రదాయంలో శూద్రులెవరైనా వేదం విన్నా, ఉచ్చరించినా కఠిన శిక్షలు విధించేవారు. అలాంటి అజ్ఞాన కాలంలో విద్యావ్యాప్తికోసం అనేక మంది సంస్కర్తలు కషిచేశారు. అలాంటి వారిలో ఫాతిమా షేక్ ఒక్కరని ఈమె సావిత్రిభాయి స్నేహితురాలు సహోద్యోగి భర్త సహకారంతో సావిత్రీబాయి సోదరుని సహకారంతో ఫాతిమా విద్యర్జన చేశారు. సావిత్రిబాయతో కలిసి జ్యోతీరావుపూలే దగ్గరే అమె చదువు నేర్చుకున్నారు. ముంబైలో రెండు పాఠశా లలు స్థాపించారు. దళితుల ఇళ్లకు వెళ్లి పిల్లల చదువు విషయంలో వారిని చైతన్యపరిచారు. గంటలు గంటలు సమ యం వెచ్చించి వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో సీని యర్ నాయకులు గట్టప్ప, మల్లికార్జున, ఆనంద్, లోకనాథం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన నల్లారి

పీలేరు, జనవరి 09 ప్రభాతవార్త

వాల్మీకిపురంలో గత 28 రోజులుగా కొనసాగుతున్న అంగన్‌వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్మికులపై కోత విధించడం ఎస్మాచట్టాన్ని ప్రయోగించడం కార్మికుల్ని భయ భ్రాంతులకు లోను చేయడం దుర్మార్గమన్నారు. పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురంలోని అంగన్‌వాడీ కార్మికులకు తెదేపా తరఫున సంపూర్ణమద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా అక్కచెల్లెమ్మలు అంటూ దీర్ఘాలు తీసే జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ఆదీర్గాలు ఎక్కడి పోయాయంటూ ప్రశ్నించారు. అంగన్‌వాడీలు గొంతెమ్మ కోరికలు కోరలేదని వారు చేస్తున్న సమ్మెలో న్యాయమైనవన్నారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచిన ఘనత తెదేపా దే అన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించడానికి అన్ని విధాలుగా ఆదుకోవడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

